


# చిన్న కూతురు

పి.వి.డి.యస్. ప్రకాష్

"ఏమే! చిన్న కూతు రింక మాటాడ
కదూ. ఏ పాటలూ పాడదు కదూ. దా
గొంతు మూగబోయినట్లే కదూ. ఆ దుర్మార్గుడ
ఆ త్రాష్టుడు దాని జీవితాన్ని, బలి తీసుకొన్నాడ
నేనప్పుడే అనుకొంటూ వచ్చాను, దానికి సరై
అలనా పాలనా లేదని. ప్స్!"

విట్టూర్చాడు నారాయణ.

సుభద్రమ్మకు భర్త ప్రవర్తన వింతగానూ
విడ్డూరంగానూ ఉంది. "ఏమయిం దీతనికి
బహుశా, మతి చలించలేదు కదా?" అన్
సంశయం వెంటాడుతోంది.

నారాయణ చిన్న కూతురిని చూద్దామని ప
రోజుల కిందట పార్వతీపురం వెళ్ళాడు. ఆ తర
వాతనుంచి ఇదీ పరిస్థితి.

కొడుకు పలకరించబోయినా, కోడలు మాట్
డినా, భార్య కసురుకొన్నా, మనమడు అల్ల
చేస్తున్నా ఏమీ పట్టించుకోడు. కాని, పదే ప
ఆ చిన్న కూతురి భోగట్టా అడుగుతాడు
మొదట్లో అతన్ని సాంత్వనపరచడం కోసం
అతన్ని ఓదార్చడంకోసం ఆ ఇంట్లో సభ్
లందరూ పాటుపడ్డారు. నారాయణ నిర్మించు
కొన్న ఆ ఏకాంత లోకంలోకి వీరూ అడుగు
పెట్టారు. కాని, అది నారాయణ లోకం
నారాయణకే ఆనందమిస్తుంది కాని, వీరి

అసలు తోచనే తోచదు. అందుకే ఎవరికి వారు చెప్పా పెట్టకుండా బయటకు వచ్చేశారు. అప్పట్నుంచి నారాయణకు వీళ్ళంటే ఒళ్ళుమంట.

"ఆ చిన్న కూతురిమీద తనకేనా అభిమానముంది! వాళ్ళకు లేదా? ఇంట్లో ఉన్నప్పుడు దాని ద్వారా ఎంత ఆనందాన్ని పొందారు! ఎన్ని మధురానుభూతుల్ని మూటగట్టుకొన్నారు! కాని గడప దాటితే అంత త్వరగా మారిపోయారా?"

ఇది నారాయణ బాధ.

ఎవరూ అర్థం చేసుకోలేదని కోపం.

మళ్ళీ అడిగాడు నారాయణ సుభద్రని అదే ప్రశ్న.

"ఏది రాసిపెడితే అది జరుగుతుంది. దీనికింత విచారం పెట్టుకొని కూడు, నీరు మానేస్తే వస్తుందా తిరిగి? మనసుని గట్టి పరుచుకోవాలి." వేదాంతం, జీవిత సత్యం క్రోడీకరించి చెప్పింది సుభద్ర.

నారాయణకు ఆ మాటలు నచ్చవు. నచ్చలేదు.

అందుకే కోపంగా "నే భోంచేయను. మీరంతా స్వార్థపరులు. ఉన్నప్పుడే దేనికైనా విలువిస్తారు. కనుమరుగైతే చాలు, కనీసం జ్ఞాపకాలలో కూడా చోటివ్వరు" అనేసి ఆ చీకటి గదిలోకి వెళ్ళిపోయాడు నారాయణ.

అసలు నారాయణకు చిన్నతనం నుంచి సంగీతం అంటే గొప్ప అభిమానం. దాన్ని నేర్చుకోవాలని, వీలయితే బాలమురళీకృష్ణగారి కోవలోకి చేరిపోవాలని ఎంతో ఉబలాటం. దానికి తగ్గట్టు నారాయణ గొంతు కూడా బాగుంటుంది. అదే విషయం అతని స్నేహితులు ఎన్నోసార్లు నారాయణతో చెప్పారు. అందుకే నారాయణ ఒంటరితనం దొరికితే చాలు, ఏవో కూనిరాగాలు తీస్తూండేవాడు. తలుచుకొని తలుచుకొని తనలో తనే పొంగిపోతూండేవాడు.

"నగుమోము కనలేని..."

"శ్రీ దయరాదా..."

"ఏ తీరున నన్ను" మొదలైన కీర్తనలు అతని నాలిక చివరన కదలాడుతుండేవి. ఎంతో గొప్పగా పాడుతుండేవాడినని మురిసిపోతుండేవాడు నారాయణ. కాని, చివరన గమకాలు, సంగీతస్వరాలు వచ్చేసరికి అతనికి చిన్నతనమనిపించేది. అవును, మరి !

శాస్త్రీయ సంగీతంపై మక్కువకాని, ఎక్కడా నేర్చుకోలేదు కదా!

నారాయణకి నేర్చుకోవాలని కుతూహలమున్నా ఆ వూరిలో సంగీత కళాశాల లేదు. అయితే నారాయణ పార్కులో వినిపించే రేడియోద్వారా అప్పుడప్పుడూ సంగీతం వింటూండేవాడు.

అతని మనసులో ఎక్కడో చిన్న కోరిక—రేడియో కొనాలని. అది కొనుక్కొని సంగీత కార్యక్రమాలు ఎడతెరిపి లేకుండా పెట్టుకొని సాధ్యమైనంతవరకు సంగీత సాధన చేయాలని ఉత్సాహం.

నారాయణ ఇంచుమించు ఏకసంథాగ్రాహి. ఒక్కసారి ఉపాధ్యాయులు ఏ విషయమైనా చెప్పే చెప్పగానే అతని మెదడు రికార్డు చేస్తుంది.

అతనిమీద అందుకే అంత నమ్మకం కాని, నారాయణ తండ్రి రేడియో కొనగలిగే స్తోమత కలవాడు కాదు.

నారాయణ స్కూలు ఫైనలు చదువుతూ ఆపేశాడు. కారణం—ఆర్థిక స్థితిగతులు పై చదువులకి ప్రోత్సహించక పోవడమే !

అయినా, ఇసుమంత బాధపడలేదు నారాయణ. తొందరగా టీచరు ట్రైయినింగ్ అయి, ఉద్యోగస్థుడయి రేడియో కొనాలన్న కోరిక అతన్ని వదలిపెట్టలేదు.

రెండేళ్ళు గడిచాయి.

నారాయణ అప్పర్ ప్రైమరీ స్కూలులో టీచరుగా పనిచేస్తున్నాడు. కాని, అవాంతరాలవల్ల అతని రేడియో కోరిక నెరవేరలేదు.

మామ కూతురినే పెళ్ళి చేసుకొన్నాడు. సంసారం పెరుగుతోంది. ఆర్థికంగా ఎదురు దెబ్బలు తినవలసి వస్తోంది నారాయణకి. తండ్రి పోవడం, తమ్ముడి చదువు బాధ్యతలు మీద పడడం—ఇలా ఎన్నో ఒకటి తరువాత ఒకటి నారాయణ జీవితంలో సమస్యలుగా ప్రత్యక్షమై అత్యవసరంగా పరిష్కారాల్ని చూపించమనేవి. అందువల్ల నారాయణ రేడియో కోరిక అంతరాంతరాలలో గూడు కట్టుకొని ఉంది.

సుభద్ర తొలి చూలు ఆడబిడ్డను కన్నది.

"మహాలక్ష్మి పుట్టింది. మహాలక్ష్మి..." అన్నాడు నారాయణరావు.

అంతే !

ఆ అమ్మాయి పేరు మహాలక్ష్మిగా స్థిరపడిపోయింది. ఆ తరువాత నారాయణకు ఇద్దరు పిల్లలు వరుసగా పుట్టారు. వారిద్దరూ మగవారే. ఒక్క కూతురే కావడంవల్ల మహాలక్ష్మిని ముద్దుగా పెంచసాగాడు నారాయణ.

సుభద్ర అతని గారాబం చూసి విసుక్కునేది. "పిల్లని పాడుచేస్తున్నా"రంటూ గోలపెట్టేది. అయినా నారాయణ వినలేదు.

నారాయణ పనిచేసిన ఏజెన్సీ ఎలవెన్సు బాకాకు ఎరియర్సు ఆ రోజు చేతికందాయి. అతని సంతోషం అంతా ఇంతా కాదు.

"మంచి రేడియో కొనవచ్చు..." ఇది అతని వూహ.

అతని కనులముందు అతని ఇల్లు కదలింది ఒక్క క్షణం.

కర్ర టేబులు ముందర గదిలో అమర్చి దానిపై సుభద్ర అల్లికగుడ్డ పరచింది. అది ఎప్పుడూ తీయలేదు. పెళ్ళయిన కొత్తలో ఒకసారి కాబోలు, సుభద్ర చూపించింది తన హస్త కౌశలాన్ని. ఆ తరువాత అది బీరువాలోనే మూలుగుతోంది కొత్త వాసనలు వెదజల్లుతూ. ఇక కర్ర టేబులు నారాయణ తాతగారిది. వంశ పారంపర్యంగా ఆ ఇంటిలో తన స్థానాన్ని పటిష్టపరుచుకొంది. కాని, అదెప్పుడూ వంటింట్లో ఆవకాయ జాడీలు మోస్తూ దిగులుగా కనిపించేది.

"నా గంభీరత్వానికి సంబంధించిన వస్తువులా ఇవి?" అని నారాయణని ఎప్పుడూ అడుగుతున్నట్లుండేది ఆ టేబులు.

"ఇప్పుడు ఆ టేబులుపైన నాజూకయిన రేడియో పెడితే ఎంత అందంగా ఉంటుంది!"

టాక్సీ హారన్ సౌండుతో ఉలిక్కిపడి ఈ లోకంలోకి వచ్చాడు నారాయణ.

ఇల్లు వచ్చింది. గబగబా లోపలకి వెళ్ళాడు నారాయణ.

చెప్పులు విడిచేచోటు ఖాళీగా లేదు. రకరకాల రంగు రంగుల చెప్పు లున్నాయి. ఇరుగమ్మలు, పొరుగమ్మలు కలగాపులగంగా మాట్లాడుకొంటున్నారు. నారాయణకి ఆశ్చర్యమనిపించింది.

"ఇది తన ఇల్లేనా?" అని ప్రశ్నించుకొన్నాడు తనలో తాను.

"ఇంతకీ సుభద్రేదీ?"

"సుభద్రా!" పిలిచాడు నారాయణ.

"వచ్చారా? మీకోసం కబు రింకా పెట్టాలను కొంటున్నాను. ఆ బాధ తప్పించారు."

"ఏమిటి, ఏమయింది?" ఆదుర్దాగా అడిగాడు నారాయణ.

"ఏం లేదండి. మహాలక్ష్మి లేదూ—పుష్పవతి అయింది."

"అలాగా!"

అతని కళ్ళముందు జేబులోని రూపాయి కాగితాలన్నీ పావురాల్లా ఆకాశవీధిలోకి ఎగిరిపోతున్న ట్లనిపించింది. ఆవకాయ జాడీలను మోస్తున్న టేబులు తన వంక జాలిగా చూసి నవ్వినట్లనిపించింది.

ఆ తరువాత పెద్దవాడి కాలేజి చదువు తోసుకు వచ్చింది. ఫీజులు, పుస్తకాలు—ఒకటేమిటి— ఎన్నో అవాంతరాలు !

రేడియో కొనాలన్న మధురమైన కలని గుండెలోనే గుప్తంగా దాచుకొన్నాడు నారాయణ.

ఆఖరికి నారాయణ పదవీ విరమణ చేశాడు. ఇంకా మహాలక్ష్మికి పెళ్ళి సంబంధం కుదర

## ఎవరా గురజాడ?

"ఈ రచనా చాతుర్యం మీకు వంశానుగతంగా వచ్చిందంటారా?" అంటూ ఒక కుర్ర అభిమాని బహు ప్రాచుర్యం కలిగిన మహారచయితను అడిగింది.

"అలా అనడానికి వీల్లేదు. ఉదాహరణకు గురజాడ వారినే తీసుకోండి. అతడి తండ్రిని గురించి మన కేమైనా తెలుసంటారా?"

"తెలీదు. అతడి తల్లినిగురించికూడా తెలీదు." అన్నది ఆ యువతి అలాను.

"నే ననేది అదే. ఇప్పుడు మీకు అర్థమవుతూ ఉండాలి."

"అయినా అర్థం కావడం లేదండీ! నా కసలు గురజాడ ఎవరో తెలీదు కదండీ!" అని నవ్వుతూ అన్నది ఆ సాహిత్యాభిమాని.

- ప్రసీల్

లేదు. వచ్చిన ప్రావిడెంటు ఫండు కానీ కూడా కదల్చకుండా అమ్మాయిపేర బాంకులో వేశాడు నారాయణ.

కొడు కప్పటికే చేతి కంది వచ్చాడు. ఇంకే దిగులూ లేదనిపించింది.

అందుకే ఒక ట్రాన్సిస్టరు కొన్నాడు నారాయణ.

ఎంతో ముద్దుగా బొద్దుగా ఉందది.

అది కొన్నరోజున నారాయణ ఆనందం అంతా ఇంతా కాదు. అవనిని జయించినంత ఆనందాన్ని పొందాడు నారాయణ.

అవును మరి !

అతని కల నిజమైంది నేటికి. దాని వయసు దాదాపు ఒక జీవితకాలం. మరి, ఆ సంతోషం చెప్ప నలవి కాదు.

ఎదురింటి ఏడుకొండల్ని పిలిచాడు. పక్కింటి పరంధామయ్యని పలకరించాడు. ఆ రోజు సుభద్రకి ఆర్డరు జారీ చేశాడు, పరమాన్నం వండమని.

"ఎందుకండీ ఇవన్నీ?" అడిగింది సుభద్ర.

"ఈ రోజు పండుగే ! మనింటికి చిన్నమ్మలు వచ్చింది. పెద్ద కూతురు మహాలక్ష్మీ. చిన్నకూతురే అది ఇకనుంచి. పెళ్ళయి మహాలక్ష్మి అత్తవారింటికి వెళ్ళినా తోచదన్న బాధ ఉండదు. మాటలతో నవ్విస్తుంది. పాటలతో కవ్విస్తుంది. మాట్లాడకమ్మా! బుద్ధిగా ఉండు. అల్లరి చేయకు అంటే అసలు మాట్లాడదు. ఎంత పొందిక! ఎంత కుదురు. దాని రాకవల్ల ఎంత అందం వచ్చిందో తెలీదా, సుభద్రా, నీకు! నీ అల్లిక గుడ్డకి కూడా అందమొచ్చింది." చిన్న పిల్లాడిలా సంబరపడుతూ అంటున్నాడు నారాయణ.

అతను చెప్పినట్టే చేసింది సుభద్ర. అందరూ కలసి ఆ రాత్రి పిక్చరు కెళ్ళారు— ఆనందానికి అంతిమ ఘట్టంలా.

వారం రోజులు గడిచాయి. రేడియో వచ్చిన వేళా విశేషమో ఏమో, మహాలక్ష్మికి పెళ్ళి సంబంధం కుదిరింది. ముహూర్తం కూడా నిశ్చయమై పోయింది. పార్వతీపురం వాళ్ళది. పెళ్ళి పనులు చకచకా సాగిపోయాయి.

మహాలక్ష్మి మెడలో మంగళ సూత్రాలు పడ్డాయి. మహాలక్ష్మి ఒక ఇంటిదయిపోయింది ఆనాటినుంచి.

అలక పాన్పెక్కాడు అల్లుడు. అతడు చూడ్డానికి చాలా శాంతమూర్తిలా కనిపిస్తాడు. కాని, అది చూపులకే. పట్టుదలకి, పంతానికి రాజు కన్నా బలవంతుడనని నిరూపించుకొన్నాడు.

"రేడియో కావాలి..." అదీ అతని అలక.

సరి, మామగారు తీరా లిగదా !

నారాయణకి గుండెల్లో రాయిపడింది.

పెళ్ళి ఖర్చులతోనే తలమునకలవుతున్నాడు ఒక ప్రక్క. అనుకొన్న అంచనాలను దాటి పోయింది ఖరు .

మళ్ళీ రేడియో కొనాలా?

అది అతని తరం కాదనిపించింది.

కాని, ఎలా గడుస్తుంది ఈ "అలకగండం?"

"ఇప్పుడే కావాలి. లేకపోతే లేవను." అది అల్లుడి పంతం.

# ఊహాగానం

**కాపు** కోడలు కంచెంత కాపురమ్మ— పాల వంటి కులమ్మ... వగైరా వగైరా...

తెనాలి రామకృష్ణుని పద్యము విన్నప్పుడు ఆ కాలంలో కూడా లేచి పోవటం వగైరాలు ఉన్నాయా అని కొంచెంసేపు అనిపించక మానదు. అయితే సృష్టిలో స్త్రీ పురుషులు పుట్టినప్పటినుంచీ ఈ స్త్రీ పురుషుల అక్రమ సంబంధాలు ఉండటమే కాకుండా కావ్య బద్ధం కూడా అయినాయి. వ్యభిచారి తనాన్ని చట్టబద్ధం చేసి పారేస్తే కొంత గోల తగ్గుతుంది.

ఇక్కడ వ్యభిచారిణి అంటే అనేకానేక ఆర్థిక వనరులకి అనుగుణంగా తన శరీరాన్ని అర్పించుకునేది అనే అర్థం వస్తుంది. అది సమాజానికి ఏమంత శ్రేయస్కరం కాదు. ప్రియురాలితనాన్నీ, వ్యభిచారి తనాన్నీ విడదీసుకోలేని వాళ్ళు అందరినీ కలిపి వ్యభిచారులనటం కూడా శుద్ధ అవివేకం.

ముఖంగా పత్రికలో ఒక కథ పడటంకోసం, రేడియోలో ఒకసారి గొంతు వినబడటంకోసం, సినిమాలో ముఖం కనిపించడంకోసం చాలా మంది ఆడపిల్లలు ఇల్లువదలి రావటం నా చిన్నతనం నుంచీ చూస్తూనే ఉన్నాను. ఇది మగపిల్లల విషయంలోనూ వర్తిస్తుంది కాని, వాళ్ళకు అయ్యే అవమానం ఏమంత ఉండదు అని సంఘం మనకు నేర్పింది. స్త్రీ విషయంలో కూడా మనం అంత తేలిగ్గా తీసుకున్నప్పుడు ఈ అవమానం అంతగా ఉండదు. ప్రకృతి స్వరూపుడైన ఈశ్వరుడు ఇరవై నాలుగు గంటల్లో స్త్రీని గర్భవతిని చేసి వూరుకుంటాడు. అది ఒక్కటే ఆమె కష్టం. ఈ విషయంలో మగ వాడు కూడా నిమిత్త మాత్రుడే. ఈ నేచర్ కాల్ ని, ఈ అవకాశాన్ని వాళ్ళెప్పుడూ దుర్వినియోగం చేసు కోరు. ఫలితం భగవత్ సృష్టికి అంకురార్పణ జరగటం. అందరూ నాలాగా ఈ విషయాన్ని గురించి ఆలోచించక పోవచ్చు.

కొంతకాలం క్రిందట నా దగ్గర సెక్రటరీగా పరమ వికారమైన ఒక యువతి ఉండేది. ఆమె గీతా రాతా కూడా అప్పట్లో బావుండటంతో ఒక బ్రాహ్మణ మునిసిపల్ ఇంజినీరుకి ఇచ్చి పెళ్ళి చెయ్యడం జరిగింది. ఇందులో కొంత చలం గారి పాత్రా ఉంది. చిత్రమేమిటంటే, భర్త ఇంజినీరు. చేతిలో కారూ, ఒంటినిండా నగలూ—ఇన్ని ఉన్నా ఆమె చిల్లర తిరుగుళ్ళు మానలేదు సరిగదా భర్త యొక్క హోదానుబట్టి లంచాలు కూడా తీసుకోటం మొదలు పెట్టింది.

ఆమెకు ఇన్ని అవసరాలు ఎందుకు కలిగినాయని ఆలోచిస్తే, రచయిత్రుల నవలలు, జమీందారు బిడ్డల స్నేహం, పనికిరాని సినిమాలు, అర్థంలేని ఆశలతో ప్రారంభమై, నా స్టేటస్ చూసి అవధులు చేరుకున్నాయి. ఈ పోటీ అనేది ఆడవాళ్ళలో ఎక్కువ. తను ఒక బడిపంతులు గారి పదిమంది సంతానంలో ఒకతి. మాజీ జమీందారు బిడ్డ స్టేటస్ తన కెన్నడూ రాదు. ఇలాంటి ఆడవాళ్ళు అసూయతో ఎంతకైనా తెగిస్తారు. ఎవడినన్నా పెళ్ళి చేసుకున్నా వాడిని డబ్బుకోసం పీడించి ప్రియులకు ఎదురిస్తారు.

ఏ ఫ్రాన్స్ లోనో, ఏ రోములోనో లాగానే నేటి భారతదేశంలో కూడా ఈ విచ్చలవిడితనం, ఈ గడే కారితనం, ఈ గండాగొండితనం ఎక్కువయినాయి. దీనివల్ల రేప్ లూ, హత్యలూ సర్వ సామాన్యం అయి పోయినాయి.

పోనీ, ఆడపిల్లగదా అని ఏ నాబోటివాళ్ళో ఆశ్రయమిస్తే, నువ్వు ఎవరికోసం ఇస్తావు? నీ బోడిరాతల్లో ఇవే కథలు గదా! నీ స్త్రీ సింపతీ ఇంతేనా? నీ మానవతావాదం ఇంతేనా? నీబోటి రచయితల్ని చాలామందిని చూశాం అని పోజు పెడతారు.

తెలిసో తెలియకో నేను ముగ్గురు నలుగురికి ఆశ్రయమిచ్చి భంగపడ్డాను, విజయవాడ లాంటి మహా పట్నంలో ఏ కంపెనీలకో అమ్మబడతారేమో ననే బాధతో. ఇప్పుడయితే ఏ అరేబియాకో చేరి పోతారు.

కాని వాళ్ళు ఇచ్చిన చేయూతని విదలించి కొట్టడమే కాకుండా మురుగ్గుంటల్లో బతుకుతున్నారని చెప్పటానికి విచారిస్తున్నాను. దీనికి కారణం ఎక్కువ భాగం సోమరితనమే. కంపెనీల్లో జీవితం ఇలా ఉంటుందట అని సినిమాల్లో చేరటానికి ఇంట్లోంచి పారిపోయి కంపెనీల్లో చేరి బతుకుతున్న ఒక పిల్ల చెప్పిన మాటలు:

వాళ్ళిష్టం వచ్చినప్పుడు లేవొచ్చుట. వాళ్ళిష్టం వచ్చినప్పుడు కాఫీ తాగొచ్చుట. ఇష్టం వచ్చినట్టు బూతులు మాట్లాడొచ్చుట. వచ్చిన సినిమాలల్లా చూడొచ్చుట. ఎవరూ ఎవర్నీ ఏమీ అనరు కనుక అదే స్వేచ్ఛ అనుకునే నో స్త్రీ, నీకు నా సానుభూతి.

నిజమే. స్త్రీత్వం ఉపయోగపడటానికే. కాదని ఎవరూ అనరు—మళ్ళీ చెబుతున్నాను. ఆ అమోఘ స్త్రీత్వాన్ని—అఖండ స్త్రీత్వాన్ని — ఆ అద్భుత స్త్రీత్వాన్ని — ఏ మూలో ఉన్న పరమేశ్వరీతనాన్ని ఒక చిన్న కథ అచ్చుపడటం కోసం రేడియోలో గొంతు వినిపించటంకోసం, సినిమా హీరో ప్రక్కన పళ్ళెం పట్టుకోటం కోసం, వ్యర్థం చెయ్యవద్దు. నీకు నచ్చకున్నా నిన్ను మెచ్చిన మహా పురుషుడు ఎవడో ఉంటాడు. అతను నిన్ను విష్ణుమూర్తి లాగా హృదయంలో చేర్చుకోవచ్చును. పరమేశ్వరునిలాగా అర్ధాంగిని చేసుకోవచ్చును. బ్రహ్మలాగా వాగ్దేవిని చెయ్యవచ్చును. అది అతని ఇష్టం— ఆ పైన నీ అదృష్టం. నో అఖండ స్త్రీత్వమా! నో పరమేశ్వరీ స్వరూపమా! భార్యగానో, ప్రియురాలుగానో ఉండు. ప్రస్తుత పరిస్థితులలో చాణక్యుడు చెప్పినట్టు రాయవేశ్యలు లేరు కనక, రాజ రక్షణ లేదు కనక జాగ్రత్తగా బ్రతుకు.

— లత

మామా అల్లుళ్ళ సవాల్ !

ఇచ్చి తీరాలన్నారు పెళ్ళి పందిట్లో అందరూ. నారాయణ తన రేడియో ఇచ్చేశాడు మారు మాట్లాడకుండా.

మహాలక్ష్మి అత్తవారింటికి వెళ్ళిపోయింది. నారాయణకి ఇల్లంతా చిన్నబోయిం దనిపించింది.

అదే మాట సుభద్రతో అన్నాడు నారాయణ. "ఇంట్లో పెద్దకూతురూ లేదు, చిన్న కూతురూ లేదు. ఇల్లంతా బోసిగా ఉన్నట్లు లేదూ! మన కెలా కాలం గడుస్తుందే?"

సుభద్ర అనేది—"కోడలు వస్తే మళ్ళీ ఆడ పిల్ల మనతో ఉంటుంది. త్వరగా సంబంధం చూడండి. అప్పుడు తోచదనే ప్రసక్తి ఉండదు."

ఆ శ్రావణంలోనే కొడుకు పెళ్ళీ అయింది. కోడలు వచ్చింది. ఇంటికి కొత్త కళ వచ్చింది. కాని, నారాయణకు మాత్రం 'చిన్న కూతురి' కొరత చెప్పలేనిదయింది.

నారాయణ రెండు మూడుసార్లు కొడుకుతో ఆ మాట అన్నాడు.

అప్పుడు వాడన్నాడు—"అదేం, నాన్నా! ఇంకా రేడియో ఏమిటి? టేపు రికార్డర్లొస్తుంటేను! వీలు చూసుకొని ఒక టేపు రికార్డరు కొందాం."

కాని, నారాయణకి ఆ మాటలు నచ్చేవి కావు. మొట్టమొదటిసారి ఇంటికి వచ్చిన ఆ రేడియో అంటేనే చెప్పలేని మమకారం అతనికి.

"పార్వతీపురం వెళ్ళొస్తానే!" అని ఒక రోజు బయల్దేరాడు నారాయణ.

"రండి, నాన్నా, అమ్మ క్షేమంగా ఉందా? తమ్ముడూ, మరదలూ ఎలా ఉన్నారు?" మహ లక్ష్మి ఆహ్వానించింది.

"ఏమ్మా! రేడియో బాగా పాడుతోందా?" అడిగాడు నారాయణ.

"బాగానే పాడుతోంది. ఈమధ్యనే సెల్సు అయిపోతే మళ్ళీ వేయించాం" అంది మహాలక్ష్మి.

"అలాగా, ఏదీ ? ఆ బుజ్జిముండ నొకసారి తీసుకురా! నే చూడాలి. నన్ను మరచిపోయిం దేమో."

తీసుకొచ్చింది మహాలక్ష్మి.

"ఏరా ! నీవూ అత్తారింటికి వచ్చేశావా? మళ్ళీ పుట్టింటికి ఎప్పుడు వస్తావురా?" అడి గాడు ఆప్యాయతగా రేడియోని ముద్దుగా తడు ముతూ నారాయణ.

మహాలక్ష్మి కాఫీ తీసుకు వచ్చింది. ఒక రెండు రోజు లుండి వెళ్ళిపోయాడ నారాయణ.

"ఎలా ఉందండీ అమ్మాయి?" అడిగింది, సుభద్ర నారాయణని.

"పిల్ల బాగుందే ! లక్షణంగా కాపురం చేసు కుంటూంది. అంతేకాదు చిన్న కూతురు లేదూ అదీ క్షేమంగానే ఉంది. ఈమధ్య బలహీనంగా ఉంటే సెల్సు వేశారట. అమ్మాయి చెప్పింది. ఎంత బాగా పాడుతుందనుకొన్నావు" అన్నాడు నారాయణ.

"అమ్మాయిని చూడాలనుంది. ఎప్పుడొస్తుం దిట ఇక్కడికి?"

"అల్లుడికి సెలవు లేదుట. వస్తుందిలే. వచ్చేటప్పుడు చిన్న కూతురిని కూడా తీసుకు రమ్మని చెప్పాను."


తరువాత రెండు నెలలకు కాబోలు మళ్ళీ వెళ్ళాడు నారాయణ, చిన్న కూతుర్ని చూడడానికి.

గడపలో కాలు పెడుతుంటే హిందీ పాటలు వినిపిస్తున్నాయి. ఒక్క క్షణం అలాగే నిలబడ్డాడు నారాయణ.

"తన చిన్న కూతు రెప్పుడూ త్యాగరాజ కీర్తనలు, తెలుగు మాటలు, పాటలే విని పిస్తుంది కాని తనింటో ఉండగా హిందీ ఎప్పుడయినా మాటా డిందా? లేదు, లేదు. బహుశా ఇది నా చిన్న కూతురి కంఠం కాదేమో?"

"నాన్నా ! ఎప్పుడొచ్చావు?" అడిగింది మహా లక్ష్మి, తండ్రిని ఆ స్థితిలో చూసి.

లోనికి వెళ్ళాడు నారాయణ. ఎదురుగా ఒక స్టూలుమీద చిన్నకూతురు కూర్చుని హిందీ పాటలు పాడుతోంది. దగ్గరలోనే మరొక కుర్చీలో కూర్చుని వారపత్రిక చదువుతున్నాడు మహాలక్ష్మి మరిది.



"ఏమండీ? ఎప్పుడొచ్చారు" పలకరించాడు పభ్యత కోసం—చిన్న కూతురి గొంతు కొంత నొక్కి.

"ఇప్పుడే ! ఏమిటి విశేషం?" అడిగాడు నారా యణ.

"మరిది గా రిక్కడే కాలేజీలో చదువు తున్నారు. మొన్ననే జాయినయ్యారు." మహ లక్ష్మి చెప్పింది.

"అలాగా !" తల వూపాడు నారాయణ.

అక్కడ ఉన్న రెండు రోజులు నారాయణ తన చిన్న కూతురిని పలకరించే అవకాశ మివ్వలే దతడు.

"దాదాపు తెలుగు మరిచిపోయిం దమ్మాయి," అనుకొన్నాడు బాధగా.

"వాళ్ళ వస్తువై పోయింది మహాలక్ష్మితోపాటు అది. వాళ్ళెలా చెబితే అలా నడుచుకోవాలి కాబోలు."

ఇక, అక్కడ ఉండ బుద్ధి కాలేదు నారా యణకు. వెంటనే తిరుగు ప్రయాణం పెట్టాడు. ఇంటికి వస్తూనే తిట్లవర్షం కురిపించ సాగాడు నారాయణ. "మనఅమ్మాయి అసలు వాడుకోవడం లేదే ఆ రేడియోని. తమ్ముణ్ణి చదివిస్తున్నాడు కాలేజీలో నీ అల్లుడు. ఎప్పుడు చూసినా ఆ ట్రాన్సిస్టర్ వాడి చేతిలోనే."

"ఇంతకీ అమ్మాయెలా ఉంది!" సుభద్ర అడుర్దా.

"బాగానే ఉంది" నారాయణ సమాధానం చెప్పాడు.

ఆ తరువాత రెండుసార్లు కన్న కూతురి దగ్గరికి వెళ్ళాడు నారాయణ.

ఒకసారి వెళ్ళినప్పుడు ఇంట్లో రేడియో కనిపించలేదు. మరిది పిక్‌నిక్‌కి తీసుకెళ్ళాడని చెప్పింది మహాలక్ష్మి.

మరోసారి వెళ్ళినప్పుడు చెప్పింది—"మీ అల్లుడికి, మరిదికి తగు వొచ్చిం దెందుకో. గట్టిగా కసురుకొన్నారు. ఒకరిమీద ఒకరు అరుచు కొన్నారు. ఆ సమయంలో మరిది రేడియో వింటున్నాడు. అది గట్టిగా నేలకేసి కొట్టి తన కోపం తీర్చుకొన్నాడు. ఇప్పుడది పాడదు నాన్నా"

"అయితే, నే బాగు చేయిస్తా నియ్యమ్మా" అన్నాడు నారాయణ కూతురితో.

"మీ అల్లుడుగారు తీసుకెళ్ళారు షాపుని బాగు చేయించాలనే. ట్రాన్సిస్టర్లో అన్ని పార్టులూ పాడయిపోయాయిట. అది బాగు చేసుకోవడం కన్న కొత్తది కొనుక్కుంటే తక్కువ ధరలో వస్తుందన్నారట" అంది మహాలక్ష్మి.

"పోనీ, పాడయిన ఆ రేడియో ఇవ్వమ్మా ! దానిమీద నాకున్న ప్రేమ నీకు తెలీదు. కళ్ళారా రుగా చూసుకొంటూ కాలక్షేపం చేస్తాను." నోరు విడిచి అడిగాడు నారాయణ.

"మీ అలుడు గా రేమంటారో అత న్నడు క్కుండా ఇచ్చేస్తే..." అంది మహాలక్ష్మి.

అలుడి నేమనడుగుతాడు నారాయణ.

ఆ తరువాతనుంచి ఇదీ వరస.

"ఏమే ! చిన్న కూతు రింక మాటాడదుకదూ. ఏ పాటలూ పాడదు కదూ. దాని గొంతు మూగ బోయినట్టే కదూ. ఆ దుర్మార్గుడు, ఆ త్రాష్టుడు దాని జీవితాన్ని బలి తీసుకొన్నాడే."

నారాయణ గదిలోనుంచి ఆ మాటలు విని పిస్తూనే ఉంటాయి.

సుభద్రమ్మకి ప్రవర్తన వింతగానూ, విడ్డూరం గానూ ఉంది.

"ఏమయిందితనికి? బహుశా మతి చలించ లేదుకదా?" అన్న సంశయం వెంటాడుతోం దామెను. ★